# టేకులపల్లిలో అక్రమ ఇసుక ట్రాక్టర్ల సీజ్: ఎస్సై శ్రీనివాస్ రెడ్డి




వార్తాపత్రిక:టేకులపల్లి,ఫిబ్రవరి 4 :టేకులపల్లి మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బుధవారం నిర్వహించిన తనిఖీలలో భాగంగా సంపత్ నగర్ సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు (3) ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు నిఘా పెట్టారు.ఈ క్రమంలో సంపత్ నగర్ ప్రాంతంలో పట్టుబడిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన ట్రాక్టర్లను తదుపరి చర్యల నిమిత్తం టేకులపల్లి తహసీల్దార్ లంకపల్లి వీరభద్రంకు అప్పగించినట్లు ఎస్సై వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో అక్రమ ఇసుక రవాణా చేసినా,ప్రభుత్వ సంపదను కొల్లగొట్టినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని,ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి కళ్యాణానికి హాజరైన శ్రీశైలం గౌడ్




వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4: మేడ్చల్ పరిధిలోని అద్వెల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కల్యాణ మహోత్సవానికి హాజరైన జగద్గురు హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. విద్యారణ్య భారతి స్వామివారు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఆలయ ధర్మకర్త రొయ్యలపల్లి మల్లేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లోసి ఎం కప్ క్రీడల పోటీలు



వార్తాపత్రిక , రాజేంద్రనగర్, డిసెంబర్ 04 : రాజేంద్రనగర్ నియోజకవర్గం లో సీఎం కప్ క్రీడల పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గురువారం సీఎం కప్ క్రీడల పోటీలపై అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కప్ క్రీడలు మూడు మండలాలు రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్ మండలాలకు చెందిన విద్యార్థులు జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ శివరాంపల్లి లో నిర్వహించబడతాయని అన్నారు. ఈనెల 07-02-2026 నాడు తాలూకా స్థాయి టోర్నమెంటు ఎంపికలు మూడు మండలాల్లోని విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకున్న వాళ్లు మాత్రమే ఆధార్ కార్డుతో రావాలని అన్నారు. అదేవిధంగా రాజేంద్రనగర్ గండిపేట్ శంషాబాద్ మూడు మండలాల తాలూకా స్థాయి క్రీడలు శివరాంపల్లి పాఠశాల గ్రామంలో ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని స్థానిక పాఠశాల పిడి జోనల్ ఇంచార్జ్ గంగా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, ఎంఈఓ శంకర్ రాథోడ్, జెడ్పిహెచ్ఎస్ శివరాంపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్, జోనల్ ఇంచార్జ్ గంగా నా యక్, జోత్స్న, పుష్పలత, సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, బాలస్వామి రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర నిమర్యాదపూర్వకంగా కలిసిన

- సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్



తుగ్గలి ఫిబ్రవరి 4 ( వార్త పత్రిక):-తుగ్గలి మండల కేంద్రంలోని కర్నూలు జిల్లా గ్రంధాలయం చైర్మన్ తుగ్గలినాగేంద్ర నివాసము నందు సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ సత్కరించారు, కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్న అయినటువంటి తుగ్గలి నాగేంద్ర ని శాలువా కప్పి పూలమాలతో సత్కరించి, మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.. అలాగే పర్యావరణాన్ని కాపాడడం కోసం ఒక చిన్న మొక్కని ఆయనకు అందజేయడం జరిగినది.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు కి ఘన స్వాగతం..



వార్త పత్రిక గండిపేట: బిజెపి జాతీయ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన శ్రీ నితిన్ నబిన్ కి రాష్ట్ర సారథ్యంలో ఘనస్వాగతం పలకడానికి శంషాబాద్ ఎయిర్పోర్ట్ తరలి వెళ్ళిన బిజెపి బండ్లగూడ జాగిర్ గ్రేటెడ్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్ షాకోట్, బండ్లగూడ కీస్మాత్పూర్ డివిజన్ల నుంచి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై 12న జరిగే సమ్మెలో ఆటో కార్మికులు

- ఆటో కార్మికుల డిమాండ్ల కోసం 12న జరిగే సమ్మెలో పాల్గొనండి. సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర




పత్తికొండ ఫిబ్రవరి 4(వార్తాపత్రిక):-ఎంతోకాలంగా ఆటో కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆరోగ్య భీమాను కల్పించాలని పత్తికొండ పట్టణంలోని స్థానిక గుత్తి రోడ్డు సర్కిల్లో ఉన్న సిఐటియు అడ్డ దగ్గర సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు తుగ్గలి రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పత్తికొండ సిఐటియు మండల కార్యదర్శి రవిచంద్ర హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 12న దేశవ్యాప్త సమ్మెలో అత్యధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కార్మికుల హక్కుల కోసం 12న దేశవ్యాప్త సమ్మెను నిర్వహించడం జరుగుతుందని కార్మికుల 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను విధించిన కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకుని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గుత్తి సర్కిల్లో ఉన్న ఆటో కార్మికులపై పోలీసులు చలానాల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని రెక్కాడితే కానీ డొక్కాడని ఆటో కార్మికులపై రక్షణ దళం కన్నెర్ర చేస్తే ఏం ప్రయోజనం అని ఆటో కార్మికుడు రోజువారీగా పనిచేస్తే 500 రూపాయలు వస్తుందని అలాంటిది వేలకు వేలు ఫైన్లు వేస్తే వారి జీవనంపై ప్రభావం పడుతుందని గుత్తి సర్కిల్లో ఆటోలు నడుపుకుంటున్న ఆటో కార్మికులకు కనీసం వసతి గృహాలు కూడా సరిగా లేవని దీన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. 2000 3000 ఫైన్లు వేస్తే వారి దిన సరి వేతనం ఐదు రోజులు పని చేయవలసి వస్తుందని అలాంటప్పుడు వారు సంపాదించిన 500 కంటే ఎక్కువ ఫైన్ ల రూపంగా కడితే వారికి పూట గడవడం కష్టమై పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో గుత్తి ఆటో స్టాండ్ కార్మికులు అంజి, దావీదు, శివకుమార్, వంశి, కుమార్, నరేష్, షావలి, శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి డెకరేషన్,సౌండ్ సిస్టం యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక



వార్తాపత్రిక: టేకులపల్లి :ఫిబ్రవరి 4 :అధ్యక్షుడిగా గుమ్మడోజు తిరుపతి ఎన్నిక 38 మంది సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గం ఏర్పాటు టేకులపల్లి మండల కేంద్రంలో బుధవారం డెకరేషన్,లైటింగ్ మరియు సౌండ్ సిస్టం యూనియన్ సభ్యుల కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని వృత్తిదారులంతా ఏకతాటిపైకి వచ్చి,తమ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్కు చెందిన మొత్తం 38 మంది సభ్యులు ఈ ఎన్నిక ప్రక్రియలో పాల్గొని సమష్టిగా నిర్ణయం తీసుకున్నారు.యూనియన్ అధ్యక్షుడిగా గుమ్మడోజు తిరుపతి ఎన్నిక కాగా,ఉపాధ్యక్షుడిగా గుగులోత్ సురేందర్ ,ప్రధాన కార్యదర్శిగా ఈసం రాజేష్ బాధ్యతలు చేపట్టారు.నూతన కార్యవర్గ వివరాలు:కార్యదర్శిగా భూక్య కిషన్,కోశాధికారిగా ఊకే లక్ష్మయ్య ఎన్నికయ్యారు.వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా జాల మురళి,నల్లమాస శంకర్ గౌడ్ ,ధరవత్ లాలు,మాదే అనిల్ కుమార్, సిలివేరు శ్రీనివాస్,ధరవత్ సురేష్,భూక్య వెంకీ,కుమార్, దొడ్డ వెంకటేశ్లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ..మండలంలోని డెకరేషన్, లైటింగ్ మరియు సౌండ్ సిస్టం రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల,యజమానుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని,యూనియన్ బలోపేతానికి అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ
ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# మార్పుకు, అభివృద్ధికి స్త్రీశక్తిని ఎన్నుకోండి ప్రవీణ అనిల్‌కుమార్

- మీ ఆడబిడ్డే మీ వార్డు నాయకురాలు
- ప్రవీణ అనిల్‌కుమార్‌కు అవకాశం



డోర్నకల్ ఫిబ్రవరి 4 (వార్త పత్రిక) :కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లం ప్రవీణ అనిల్ కుమార్ పదో వార్డు కౌన్సిలర్ పదవికి బరిలోకి దిగారు. మీ ఆడబిడ్డను ఆదరించండి, నన్ను గెలిపించండి అంటూ ఓటర్లకు పిలుపునిచ్చారు.వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల సమస్యలను స్వయంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు, మురుగు కాలువలు, తాగునీటి సౌకర్యాలు, వీధి దీపాలతో పాటు విద్యా, ఆరోగ్య రంగాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ప్రకటించారు.మహిళా శక్తికి ప్రాధాన్యం ఇస్తూ, యువతకు అవకాశాలు కల్పిస్తానని వెల్లడించారు. పేదల ఇళ్లకు చేరువయ్యే నాయకత్వం అందిస్తానని హామీ ఇచ్చారు. పదో వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అంటూ విజయ భరోసా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తున్నారు ఈ కార్యక్రమంలోమారబోయిన లక్ష్మీనారాయణ, పచ్చిపాల గోపి, రెడ్డబోయిన భాస్కర్, విజయ్, యాకయ్య,కొండిరి నరేష్,బాబా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# బస్తీ సమస్యల పరిష్కారమే లక్ష్యం

- అధికారులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన



వార్త పత్రిక, రాజేంద్రనగర్, డిసెంబర్ 04 : కాలనీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్కిల్, కాటేదాన్ డివిజన్లో పర్యటించారు. అదేవిధంగా శ్రీరామ్ నగర్ కాలనీ, వెంకటేశ్వర నగర్, నేతాజీ నగర్ బస్తీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్ కాలనీ, వెంకటేశ్వర నగఈ పర్యటనలో మున్సిపల్ (జి ఎచ్ ఎం సి), వాటర్ వర్క్స్ అధికారులను వెంటపెట్టుకుని వెళ్లిన ఎమ్మెల్యే, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారులకు ప్రత్యక్షంగా చూపిం చారు. బస్తీలలో మురుగునీరు నిలిచిపోకుండా డ్రైనేజీ పైపులైన్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా వెంకటేశ్వర్లనగర్, నేతాజీ నగర్ వాసులకు క్రమబద్ధంగా మంచినీటి సరఫరా జరిగేలా చూడాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు.
పాడైపోయిన అంతర్గత రోడ్లకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి, నిధులు మంజూరు చేయిస్తామని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ప్రజల ముంగిటకే పాలన అందించడమే మా లక్ష్యం. బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించాను. శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర్లనగర్, నేతాజీ నగర్ ప్రాంతాలను ఆదర్శ బస్తీలుగా తీర్చిదిద్దుతాం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వాటర్ వర్క్స్ ఏఈలు, డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ టి ప్రేమ్ గౌడ్ కృష్ణ గౌడ్ మాధవరెడ్డి సుధాకర్ గౌడ్ , దత్తు, జైపాల్ స్వామి గౌడ్ తిరుమల వెంకటేష్ గౌడ్ సోమా శ్రీనివాస్ కుమార్ యాదవ్ డాక్టర్ కృష్ణ గోపి శ్రీనివాస్ గుప్తా చారి బాబురావు కిట్టు నారాయణ శివ బాషా శ్రీను మహేష్ గౌడ్ భీమేష్ రెడ్డి అంజయ్య మల్లేష్ లక్ష్మారెడ్డి బొల్లా వెంకటేష్ సురేష్ రాముఅనిల్ జగదీష్ సురేష్ రంగయ్య ప్రభాకర్ గౌడ్ విజయ్ పవన్ పార్టీ ముఖ్య నాయకులు మరియు బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ ఆడబిడ్డకు ఓ అవకాశం మీ ఆశీర్వాదంతో అభివృద్ధి సాధ్యం"

- ప్రజల ఆశీర్వాదమే బలం సేవే నా అసలు రాజకీయము" లక్ష్మీ ప్రసన్న గోపి



డోర్నకల్ ఫిబ్రవరి 4(వార్త పత్రిక) :డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వార్డు అభ్యర్థి బాషిపంగు లక్ష్మీ ప్రసన్న గోపి ప్రజలను ఆకట్టుకునే హామీలతో ముందుకు వస్తున్నారు. కౌన్సిలర్గా అవకాశం కల్పిస్తే తన వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, అవసరాలు తనకు తెలుసని, వార్డు సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించడమే తన లక్ష్యమని తెలిపారు.తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పేదలకు సంక్షేమ పథకాల చేరువ --- ఇవన్నీ తన ప్రాధాన్య కార్యక్రమాలుగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వార్డు అభివృద్ధిని సమగ్రంగా తీసుకెళ్తానని చెప్పారు.ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపిస్తే, పదవిని అధికారంగా కాకుండా బాధ్యతగా భావిస్తాను. ప్రతి ఇంటికి చేరి సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపిస్తాను అని లక్ష్మీ ప్రసన్న గోపి పేర్కొన్నారు. అభివృద్ధి కోసం పార్టీ భేదాలు పక్కనబెట్టి అందరితో కలిసి పనిచేస్తానని ఆమె అన్నారు.ప్రజల ఆశీర్వాదమే తన బలం అని, వార్డు అభివృద్ధి ద్వారానే ప్రజల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేస్తూ మద్దతు కోరారుప్రజల సేవే లక్ష్యంగా మీ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే, మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.
ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తాను. అభివృద్ధే నా ధ్యేయం, ప్రజలే నా బలం.

# భాజపా జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ కు ఎయిర్పోర్టులో ఘన స్వాగతం

- పెద్ద ఎత్తున స్వాగతం పలికిన భాజపా నాయకులు





వార్తాపత్రిక , రాజేంద్రనగర్, డిసెంబర్ 04 : బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ కు భాజపా నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. భాజపా జాతియ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నిబిన్ తొలిసారిగా తెలంగాణకు వస్తుండడంతో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం భాజపా నాయకులు పెద్ద ఎత్తున ఎయిర్పోర్ట్ కు చేరుకొని అధ్యక్షునికి ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట బీజేపీ నాయకులు భారీగా ర్యాలీ నిర్వహించారు.

